# సాధ్యత ధరను సవరించండి..

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కోరిన ఎంపిలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** ప్రస్తుత ఇన్‌పుట్ ఖర్చుల ఆధారంగా సాధ్యత ధర (రెమ్యునరేటివ్ ధర)ను సవరించాలని బిఆర్ఎస్ ఎంపిలు, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని కోరారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ ఢిల్లీలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండాను కలిశారు. సిఎసిపి ద్వారా సాగుఖర్చును తిరిగి గణించడం, దిగుమతి సుంకం యంత్రాంగాన్ని రూపొందించడం, దిగుమతి సుంకాలను తిరిగి విధించడం, జాతీయ ఆయిల్‌పామ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఆయిల్‌పామ్ పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, సాగు ఖర్చులు భరించలేక నష్టపోతున్నారని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని వయబిలిటి ధరను సవరించాలని అసోసియేషన్ కోరుతున్నట్లు తెలిపారు. వారి మనోవేదనలను పరిష్కరించడానికి జోక్యం చేసుకోవాలని, సమస్యలన్నింటిని పరిగణనలోకి తీసుకుని కనీస ధరను రూ. 20 వేలు చేయాలని, తెలంగణలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆయిల్‌పామ్ ఉత్పత్తిదారులకు న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు.



కేంద్ర మంత్రికి వినతి అందజేస్తున్న ఎంపిలు

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# సర్కారు మారినా..! తీరు మారలే..!



**ఎక్సైజ్ శాఖ.. సర్కారుకు ఆదాయం తెచ్చి పెడుతున్న అతిపెద్ద శాఖల్లో ఒకటి. అయితే ఆ ఆదాయం సక్రమమైన మార్గాల్లో వచ్చి ప్రభుత్వానికి చేరితే ఏ ఇబ్బంది లేదు.. కానీ ఇదే అవకాశంగా భావించి తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు కొందరు ఎక్సైజ్ శాఖ అధికారులు. తమకు అనుకూలంగా ఉంటే నిబంధనలు ఏవీ పట్టవు. అనుకూలంగా లేకపోతే షాప్ రోడ్డుపక్కన వాహనాలు నిలిపినా జులుం ప్రదర్శిస్తారు.. ఈతంతు అంతా షరా మాములే..అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడినా ముడుపులు, మాముళ్లు యధావిధిగా అందుతుండడం గమనార్హం. దుకాణాదారులు ఎమ్మార్పీ ధర కంటే రూ.5ఎక్కువగా అమ్ముతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.**


*- మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త*

- యథేచ్చగా ఎక్కువ ధరలకు మద్యం అమ్మకాలు
- యధావిధిగా ఎక్సైజ్ శాఖకు మాముళ్లు
- నెలవారీ ప్యాకేజీలు..దుకాణాల వారీగా..
- ఉమ్మడి జిల్లాలో కొన్ని మండలాల్లో కొనసాగుతున్న తంతు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మద్యం దందా మస్తుగా సాగుతున్నది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ కాదు..తక్కువ అమ్మినా నిబంధనలకు విరుద్ధం. అయినా ఇవేవి తమకు పట్టవంటూ వ్యాపారులు యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారు. సర్కారు మారినా అధికారుల తీరు మాత్రం మారలేదని పలువురు వాపోతున్నారు. బెల్టు షాపులపై ప్రభుత్వ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఖచ్చితమైన నిర్ణయం ప్రకటించపోవడంతో గ్రామాల్లో దర్జాగా విక్రయాలు జరుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం నాలుగు డివిజన్లు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల ఉన్నాయి. జడ్చర్ల, కోస్గి, మహబూబ్‌నగర్, నారాయణపేట, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, ఆత్మకూరు, కొత్తకోట, వనపర్తి, అలంపూర్, గద్వాల కలిపి 14 సర్కిళ్లున్నాయి.

**చూసి చూడనట్లుగా 'బెల్టు' దందా..**

ఎక్సైజ్, పోలీస శాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపుల నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధిక ధరలకు, వేలాపాలా లేకుండా మద్యం విక్రయిస్తుండడంతో పల్లెల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుందంటే ఏ స్థాయిలో మద్యం దందా కొనసాగుతుందో ఇట్టే తెలుస్తున్నది. కొన్ని ప్రాంతాల్లో అయితే సిండికేట్ అధిక ధరలకు విక్రయాలు జరుపుతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. మండలాల్లో సైతం రెండు, మూడు మద్యం దుకాణాలు ఉన్న చోట సిండికేట్ అయితున్నారు. ఒకటి హోల్ సేల్, మరొకటి రిటైల్ అమ్మకాలు జరుపుతారు. ఇక వాళ్ల ఆడిందే ఆట.. వాళ్ల చెప్పిందే ధర. ఎంఆర్‌పీ కంటే అధికంగా విక్రయిస్తారు. బాటిల్‌పై రూ.5 లేదా రూ.10 ఎక్కువకు అమ్ముతారు. ఇందంతా అధికారులకు, స్థానిక నేతలకు తెలియదా అంటే అంతా తెలిసే చేస్తారు. ఎవరి లెక్క వారికి ముట్ట జెబుతారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని అధిక ధరలకు మద్యం విక్రయాలు నిలిపివేయాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.



## బీఆర్ఎస్ నాయకులు భాష మార్చుకోవాలి..

**-రాష్ట్ర గీతంగా ఆమోదిస్తే ఓర్వలేకపోతున్నారు: ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు తమ ఓటు హక్కుతో చెప్పిన గుణపాఠాన్ని జీర్ణించుకోలేక నోరు అదుపులో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా అన్‌పార్లమెంటరీ భాష వాడుతూ కించపర్చడం సిగ్గుచేటుకరమని, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తూ మాట్లాడుతున్న భాషను మార్చుకోవాలని, లేనిచో తగిన బుద్ధి చెబుతామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హెచ్చరించారు. అందెశ్రీ గాయకుడు రాసిన గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదిస్తే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తమ నీచపు బుద్దిని చూపిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సారి నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అచ్చంపేటఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడువంశీకృష్ణ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 60రోజులు గడుస్తుండటంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎక్కడ తమ ఉనికిని కోల్పోతామోనని విమర్శలు చేస్తూ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రయత్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు కల్పించిన ఉద్యోగాల కంటే ఎంతోమందిని విధులనుంచి తొలగించి వారి పొట్టన కొట్టిన విషయాన్ని మరిచారా అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని ఇప్పటికి 2 గ్యారెంటీ పథకాలు అమలు చేశామని, మరో 2 గ్యారెంటీ పథకాలు త్వరలోనే అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ 9 సంవత్సరాల పాలనలో అందిన కాడికి దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. గవర్నర్ ప్రసంగం అద్భుతంగా ఉందని, ఆ ప్రసంగాన్ని జీర్ణించుకోలేక కార్యాలయం కూడా కేటాయించలేద న్నారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, రాంచందర్‌నాయక్‌లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## అభివృద్ధి పనులు శాశ్వతంగా మిగిలిపోతాయి..

**క్రికెట్ ఫైనల్ పోటీని ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**పేబ్బేర్ ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** ప్రజాపక్షంలో మనం చేపట్టేఅభివృద్ధి పనులు శాశ్వతంగా నిలుస్తాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రతి ఏడాది నిర్వహించు శ్రీ చౌడేశ్వరి ఉత్సవాలను పేరస్కరించుకొని పి.జె.పి క్రీడాప్రాంగణంలో హనుమాన్,అజాద్ యూత్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న పెబ్బేర్ ప్రీమియర్ లీగ్ 14 క్రికెట్ ఫైనల్ పోటీని గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్‌తో కలిసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించి క్రీడాకారులను ఉత్సహపరిచారు. మంత్రిగా ఉన్న హయంలో ఎంతో కష్టపడి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడిపెబ్బేరు పట్టణానికి తలమానికంగా ఉన్న పి.జె.పి క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటుకు కృషిచేసినందుకు మంత్రి నిరంజన్‌రెడ్డికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా మాజీమంత్రి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రత్యేకచోరవతోనే క్రీడామైదానం ఏర్పాటుచేశామన్నారు. కేయిదామైదాణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరచే బాధ్యత మున్సిపాల్ పాలకవర్గం తీసుకోవాలని సూచించారు. పురపాలక కేంద్రంలో చేపట్టే అభివృద్ధికార్యక్రమాలకు నాతోడ్పాటు ఉంటుందన్నారు. ఈకార్యక్రమములో మున్సిపాల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బిఆర్ఎస్ మండలఅద్యక్షుడు వనంరాములుయాదవ్, కౌన్సిలర్స్ అక్కమ్మ, గుడిసె పద్మ, మేకల సుమతి, పార్వతమ్మ, ఎల్లారెడ్డి, రామకృష్ణ, నాయకులు గౌనిబుచ్చారెడ్డి, రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి, విశ్వరూపం, శంకర్ నాయుడు, మేకల ఎల్లయ్య గుడిసె వేణు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి:కలెక్టర్


**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో పదవ తరగతి విద్యాబోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పర్యవేక్షణ తదితర అంశాలపై డీఈఓ, ఎంఈఓలు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువులో వెను కబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యలు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజ రుశాతం పెంచాలని, ఫలితాలు 100శాతం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారి గా పాఠశాలలు ఏ స్థాయిల్లో ఉన్నాయని 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత మెరుగు పరచడానికి ఏమేమి చేస్తున్నారని, స్లిప్ టెస్టులు ఎన్ని పెట్టారు, ఎంతమంది హాజరయ్యారని వారికి వచ్చిన మార్కులు ఎన్ని స్కూల్ వారిగా మండలాల వారిగా లిస్ట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు ప్రత్యే క తరగతులు నిర్వహించడం, ముఖ్యమైన పాఠ్యాంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూ చించారు. ఆయా సబ్జెక్టులలో విద్యార్థుల బోధన విషయంలో సబ్జెక్టు టీచర్ల పాత్ర కీలకమన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. సబ్జెక్టు టీచర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో టీంగా పనిచేస్తే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. సమావేశంలో డీఈఓ ఇంఛార్జి ఇందిర, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, ఎంఈఓలు రాజు, నరసింహ, ఎస్తేరు రాణి, మండల విద్యాధికారులు, సెక్టార్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

## కవిత వ్యాఖ్యలను ఖండించిన మంత్రి కొండా సురేఖనారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై గురువారం అసెంబ్లీలోని మీడియా పాయింట్‌లో రాష్ట్ర అటవిశాఖమంత్రి కొండాసురేఖ, నారాయణపేటజిల్లా ఎమ్మెల్యేలు డా. చిట్టెం పర్ణికరెడ్డి, శ్రీహరిలతో కలిసి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంపై కవిత చేసిన ఆరోపణలు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉన్నాయన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికి న్యాయం చేయకపోగా, పదేళ్ల టిఆర్ఎస్ పరిపాలనలో నిరుద్యోగులకు అన్యాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణను అన్ని విధాలా దోచుకున్న వారు నేడు మాట్లాడుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులన్ని ఆంధ్ర ప్రాంత గుత్తేదారులకు ఇచ్చి వారిని పెంచి పోషించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వా నిదేనన్నారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ అవినీతి అధికారి మహెందర్‌రెడ్డిని నియమించారంటూ కవిత చేసిన ఆరోపణపై స్పందిస్తూ టిఆర్ఎస్ పరిపాలనలో డిజిపిగా మహెందర్‌రెడ్డిని ఎందుకు నియమించారు చెప్పాలన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

## శ్రీశైలం, నాగార్జునసాగర్ తెలంగాణ హక్కు..!

**రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్‌రెడ్డి**
**రంగారెడ్డి గూడెంలో మీడియాతో మాట్లాడిన మంత్రి**
**పాల్గొన్న ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మేఘారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** కృష్ణ పరివాహక ప్రాంతంలో ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు తెలంగాణ హక్కు అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన వనపర్తి జిల్లా కొత్తకోటలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం హైదరాబాద్ నుండి కొత్తకోట వెళుతూ మార్గ మధ్యలో జడ్చర్ల మండలం, రంగారెడ్డిగూడలో ఉన్న జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనరుధ్‌రెడ్డి మంత్రిని తన నివాసానికి ఆహ్వానించగా మంత్రి కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగర్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులు తెలంగాణ హక్కు అని రాష్ట్రం ఈ హక్కును వదులుకునేందుకు సిద్ధంగా లేదని అన్నారు. అన్ని రకాలుగా రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు మంత్రి వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున మంత్రికి బొకేలు, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

## రక్తదానం మానవత్వానికి ప్రతీక...

**-మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ**
**-తలసేమియా బాధితులకు రక్తదానం అభినందనీయం**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు బ్రదర్ షఫీ అన్నారు. హెల్తీ లైఫ్ మె బర్త్ రైట్ (ఆరోగ్యకరమైన జీవితం నా జన్మ హక్కు) సంస్థ జిల్లా ప్రతినిధి, ఎనజిక్, కెంగేన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ మొహమ్మద్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శాలీఖాన్ వీధిలో సీపీఐ కార్యాలయం వద్ద తలసేమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి సంస్థ వ్యవస్థాపకులు ప్రకాష్ శాస్త్రీతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం రక్తం అవసరమయ్యే తలసేమియా బాధితుల కోసం రక్తదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. పుట్టుకతోనే ఈ వ్యాధి వారిన పడే వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల రెండు సార్లు రక్తం మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ప్రజల్లో ఉన్న మానవత్వానికి ప్రతీక అన్నారు. హెల్తీ లైఫ్ మె బర్త్ రైట్ సంస్థ వ్యవస్థాపకులు ప్రకాష్ శాస్త్రీ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులపై తమ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యంగా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన సంస్థ జిల్లా ప్రతినిధి ఫక్రుద్దీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందు ప్రముఖ వైద్యులు నవీన్‌కుమార్, చక్రధర్‌రెడ్డిలు రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హబీబ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తైలి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకులు ఆనంద్‌జి, బీఆర్ఎస్ నాయకులు కరుణ్‌లాల్, పలువురు నాయకులు సయ్యద్ రఫియొద్దిన్, యూసుఫ్, అలీ అహ్మద్ పాష, అబ్దుల్ ఖాసీం, వీణ, దర్వేష్, జాఫర్, రియాజ్, రఫి, ఆరీఫ్, అష్రఫ్, నిరంజన్, అన్వర్, అత్తారి, రమేష్ తదితరులు ఉన్నారు.




రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న షఫీ

## జిల్లా దవాఖాన ఆవరణలో దారుణం..


**- పసిపాప అపహరణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖాన ఆవరణలో దారుణం చోటుచేసుకున్నది. అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు, అంజమ్మ దంపతులు తమ నాలుగు నెలల అంగవైకల్యం గల పసిపాపతో గురువారం తెల్లవారుజామున మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు వచ్చారు. తెల్లవారుజామునే తమ బిడ్డకు దవాఖానలో చికిత్స చేయించాలని దవాఖాన ఆవరణలో షెడ్డులో పసిపాపతోపాటు నిద్రించారు. అయితే తీరా నిద్ర లేచాక చూస్తే పసిబిడ్డ లేకపోవడంతో ఆందోళన చెందారు. ఎక్కడ వెతికినా ఎలాంటి సమాచారం అందకపోవడంతో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తమ బిడ్డను ఎత్తుకెళ్లినట్లు తెలుసుకొని గుండెలు పగిలేలా ఏడ్చారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అర్ధరాత్రి దవాఖానకు చేరుకోవడంతో గురువారం ఉదయం బిడ్డకు చూయించుకుందామని షెడ్డులో తలదాచుకున్నారు. అయితే వారు దవాఖానలో అడ్మిట్ కాలేదని సూపరింటెండెంట్ జీవన్ తెలిపారు.

## గ్రామాలలో కొత్తవారు కనిపిస్తే 100 కాల్స్ కు సమాచారం అందించండి...

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయరాదు: జిల్లా ఎస్పీ రీతిరాజ్..**

**ఇటిక్యాల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వేరే రాష్ట్రాలకు చెందిన వారు జిల్లాలో తిరుగుతు పిల్లలను తీసుకెళుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం నిజం కాదని తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసే వారిపై పోలీస్ సోషల్ మీడియా విభాగం నిఘా ఉంటుందని తమ ప్రాంతంలో వీటికి సంబందించి ఏదైనా సమాచారం ఉంటె లోకల్ పోలీస్ వారికి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ రీతిరాజ్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ గత రెండు రోజుల నుండి జిల్లాలోని పలు వాట్సప్ గ్రూప్‌లలో ప్రచారం అవుతున్న అంశం వేరే రాష్ట్రాలకు చెందిన వారు మన జిల్లాలోని గ్రామాలలో, పట్టణాల్లో తిరుగుతూ చిన్న పిల్లలను ఎత్తుకెల్లుతున్నారన్న ఫోటోలు, వీడియోస్ పోస్టు చేస్తున్న ప్రచారం నిజం కాదని జిల్లా ఎస్పీ రీతిరాజ్ వివరించారు. సోషల్ మీడియాలో వస్తున్న అంశం గురించి జిల్లలో గ్యాంగ్ తిరుగుతున్నట్లు పోలీసులకు ఎలాంటి సమాచారం గాని, ఆధారాలు గానీ లేవని రోజు వారిగా జిల్లా అంతటా నిరంతరం నిఘా ఉంచి గస్తీ నిర్వహిస్తున్నామని పట్టణ ప్రాంల్లో బ్లూ కోల్ట్ వాహనాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచడమయిందన్నారు. అదేవిధంగా జిల్లాలోకి ప్రవేశించే అన్ని రహదారులలో, పట్టణాలలో సిసి కెమెరాలతో నిఘా ఉంచడమైనదని రాత్రి సమయాలలో స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు పెట్రోలింగ్ వాహనాలతో పటిష్టమైన నిఘలో ఉంచడం జరిగిందని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు నిజం కాదని వాటిని ఎవ్వరు నమ్మొద్దని, ఇలాంటివి ఏమైనా తమ గ్రామాలలో జరిగితే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీస్ వారు వాస్తవాలను విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాంటి వారు ఎవరు జిల్లాలో తిరగడం లేదని సోషల్ మీడియా విభాగం ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రీతిరాజ్ వివరించారు.



జిల్లా ఎస్పీ రీతిరాజ్

## శ్రీ క్రోధినామ సంవత్సర పంచాగాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుదవారం రాత్రి వీరశైవ జంగమ అర్చక పురోహిత సంఘం అధ్వర్యంలో శ్రీ క్రోదినామ సంవత్సర నూతన పంచాగాన్ని ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి ఆవిష్కరించారు.స్థానిక ప్రజాభవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బ్రహ్మ శ్రీ నందుల మఠం శశిభూషణ సిద్దాంత వీరశైవ ఆగమ సలహాదారుల చేత శ్రీ కొలను భారతి పంచాగాన్ని గునించబగింది.పంచాగం ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యేకు వీరశైవ బ్రహ్మణులు వేద మంత్రోశ్చరణచే ఆశిర్వచనం పలికారు. అలాగే ఎమ్మెల్యే దంపతుల ఫోటోను అర్చకులు ఎమ్మెల్యేకు అందజేశారు.పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఉమ్మడి జిల్లా వీరశైవ జంగమ అర్చక పురోహిత సంఘం,నియోజకవర్గం ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చక సంఘం అధ్యక్షుడు కన్మనూర్ సురేశ్‌శాస్త్రి,సర్వేశ్వర్‌శాస్త్రి,గోపన్‌పల్లి మఠం సురేశ్‌శాస్త్రి,భూషణ్‌స్వామి పరమేశ్‌స్వామి, రవిశంకర్ శాస్త్రి,నటరాజ్‌శాస్త్రి,అనిల్ దంపతులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దరాజమూర్ అంజిల్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి సిఐగా బాధ్యతలు తీసుకున్న సోమ నర్సయ్య..

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** కోస్గి నూతన సిఐగా జె. సోమనర్సయ్య గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ సిఐగా పనిచేసి బదిలీపై రావడం జరిగింది. ఇంతకు ముందు కోస్గి సిఐ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న జనార్ధన్ ఐజిపి ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. అనంతరం నూతన సిఐ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యాలయంలో కలిసి మొక్కను అందజేశారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, వారికి భద్రతా భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నూత న సిఐ మాట్లాడుతూ కోస్గి సర్కిల్ పరిధిలో ప్రజలందరికి అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే సర్కిల్ పరిధిలోని ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరిత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ తెలిపారు.



## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు:మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**క్రమ, శిక్షణ కటోర సాధనతో ప్రతి క్రీడాకారుడు సాధన చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. గురువారం కల్వకుర్తి మినీ స్టేడియంలో జరుగుతున్న పుట్ బాల్ క్రీడాకారుల శిక్షణను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సందర్శించారు. పుట్ బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులును చైర్మన్ ఎడ్మ సత్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్ బాల్ క్రీడా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం ఉన్న క్రీడా అని ఆయన అన్నారు. పుట్ బాల్ క్రీడాలో రాణిస్తే దేశ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్ గౌడ్, కోచ్ వెంకట్రామ్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: సీఐ నాగర్జున



**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సీఐ నాగర్జున తెలిపారు. బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ నాగర్జున సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైతన్యపురిలో సీఐగా విధులు నిర్వరిస్తూ బదిలీపై కల్వకుర్తికి వచ్చానన్నారు. మాదక ద్రవ్యాల వాడకం, విక్రయం, కొనుగోలు చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. యువత ప్రధానంగా మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ చాలెన్లపై గడువు పెంచిందని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరి సహకారంతో కల్వకుర్తిలో శాంతిభద్రతలను పరిరక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## మతాలకతీతంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహించుకోవాలి...

**-ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**మతాలకతీతంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలోని హజ్రత్ ఖాజా బందే నవాజ్ 63వ ఉర్సు ఉత్సవాలకు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రత్యేక ఫాతిహా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, ఎండీ.ఖాజామైనుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, సుభాష్, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్,సతీష్, సుమన్, గణేష్, కిశోర్, విష్ణు తదితరులు ఉన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా జువిశెట్టి కిరణ్‌కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ నూతన అధికారిగా జువిశెట్టి కిరణ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న జె. కిరణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమిస్తూ రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి డీపీఆర్ఓ సీతారాం నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఇప్పటి వరకు నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి పౌర సంబంధాల శాఖ అధికారిగా పనిచేసిన పీ.సీతారం బాధ్యతలను అప్పగించి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి రిలీవ్ అయ్యారు.రిలీవ్ అయిన పి.సీతారాంను కార్యాలయ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## వేతనంతో కూడిన సమాన జీతం ఇవ్వండి ..



**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** విద్యుత్ మీటర్ల రీడర్స్‌గా మేము గత 15 సంవత్సరాల నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నాం. మాకు గృహ జ్యోతి పథకం అమల్లోకి రావడంతో మాకు పనిభారం పెరిగింది. దాని ద్వారా రేషన్ కార్డు ఆధార్‌కార్డు ఫోన్ నెంబర్ లింకు చేయమని ప్రభుత్వం నుండి ఆదేశం రావడంతో కావున మాకు పని భారం పెరిగింది. కావున మాకు నెలవారి పనిదినాలు కల్పించి కనీస వేతనమైన అమలు చేయగలరని మనవి మాకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది. కావున ఈ ప్రభుత్వం అయినా మాకు న్యాయం చేసి మా శ్రమకు తగిన ప్రతిఫలం చేయగలరని వినతిపత్రం అందజేసిన విద్యుత్ మీటర్లు రీడర్స్, కార్యక్రమంలో మాసం వేణు, నరేశ్, సురేశ్, రాజేశ్, సంజీవ్, శివ, భాష, రాము, రాకేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 నుండి పెద్దచింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు..

**ధరూర్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తి శ్రీ శాలివాహన శక 1945 శోభకృత్ నామసంవత్సర మాఘ శుద్ధ తదియలు మొదలు శుద్ధ దశమి వరకు శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవములు ఈ నెల 12 నుండి 19 వరకు జరుగుతాయని దేవాలయ వ్యవస్థాప క వంశీయులు గిరి రావు, ఈ ఓ కవిత తెలిపారు. 12న అంకురార్పణ ధ్వజారోహణం, 13న ఉపనయనం, తెప్పోత్సవం, పల్లకిసేవ, ప్రభోత్సవం , 14న రాత్రి 10 గంటలకు రథోత్సవం, 15 ప్రభోత్సవం,16న అవబ్రుత స్నానం,17న భీష్మాష్టమి, 18న మధ్యాహ్నావ మి, 19న పల్లకి సేవ స్వస్తి వాచకం ఉంటాయని తెలిపారు. 12న ధ్వజారోహణ సందర్భంగా నూతన ధ్వజస్తంభం ప్రతిష్టించి నందుల స్వామి వారు కులదేవతగా ఉన్న భక్తులు ఇంటి ఆడపడుచులకు నూతన వస్త్రములు పెట్టుకోవాలని తెలిపారు.



స్వామి వారి చరిత్ర జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పెద్దచింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్టంపబడిన శ్రీ శేషదాసుల వారిచే బాహ్య ప్రపంచానికి ఈ స్వామి దర్శన భాగ్యము కలిగింది. శ్రీ శేషదాసుల వారి అసలు పేరు శేషగిరిరావు వీరు పెద్ద చింతరేవుల గ్రామం నుండి 10 కి.మీ దూరంలో గల ధరూరు గ్రామం పట్వారిగా పనిచేయుచుండిరి. ఇట్టి మహ వ్యక్తికి గద్వాల సంస్థానము మహారాజు సోమ భూపాల్ నుండి ఏదోక సందర్భములో అవమానము జరిగి పట్వారి పనిని త్యజించి సంసార జీవనంపై విరక్తి చెంది గద్వాల నుండి అడవి ప్రదేశము అయిన ఇప్పటి పెద్ద చింతరేవుల గ్రామమునకు మరణించవలెనని వచ్చి అక్కడ పెద్దపాముల పుట్టయందు చేయు పెట్టి దుచస్తూ నిద్రపోయేను. గాడ నిద్ర సమయంలో శ్రీ ఆంజనేయస్వామి కలలో కనిపించి నేను ఈ పుట్టలో ఉన్నాను. పుట్టను తవ్వి తీసి నా సేవ చేయమని ఆజ్ఞావించనైనది. మరుసటి రోజు పాముల పుట్టను తవ్వగా లోపల ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దర్శన భాగ్యము లభించింది. ఆరోజు నుండి స్వామి వారికి రెండు రోజులు ఉపవాసంతో సేవచేసినాడు. రెండవ రోజు రాత్రి శ్రీ ఆంజనేయస్వామి వారు పెద్ద చింతరేవుల గ్రామం నుండి 3 కి.మీ దూరంలో గల రేవులపల్లి గ్రామ పట్వారి అయిన తిమ్మప్పకు కలలో కనిపించి శ్రీ శేషదాసుల వారి సేవ చేసి వారి తపస్సుకు సహకరించవలసిందిగా ఆజ్ఞపించనైనది. స్వామి వారి ఆజ్ఞానుసారం మరుసటి రోజు పెద్ద చింతరేవుల గ్రామంనకు వచ్చి స్వామి వారికి వైద్యం సమర్పించి శేషదాసుల వారికి తినిపించి తాను తినుచుండేను. కొన్ని రోజుల తరువాత పట్వారి తిమ్మయ్య ప్రజల సహకారంతో స్వామి వారికి చిన్న గర్భగుడి నిర్మించారు. ఈ విధంగా శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్టంపబడిన శ్రీ స్వామి వారు శ్రీ శేషదాసుల ద్వారా ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ స్వామి ఉగ్రమూర్తి అయినందున ఇక్కడ ప్రజలు స్వామి వారి పరిసర ప్రాంతంలో సంచరించుటకు భయపడినారు. శ్రీ శేషదాసుల వారు తన తపస్సు శక్తిచే స్వభావమూర్తిగా మార్చినాడు. శ్రీ శేషదాసుల వారు ఇక్కడ 20 సం.లు కఠోర తపస్సు చేసి పండరిపురం పాండురంగస్వామి దర్శనం చేసుకున్నారు. శేషదాసుల వారి కాల వ్యవధి 1802 నుండి 1885 వరకు ఇట్టి ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు అధికసంఖ్యలో వచ్చి స్వామివారికి మొక్కులు సమర్పించుకుంటారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా జడ్పీచైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, హాజరుకానున్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి :డి.శారద

**మక్తల్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన శంకరప్ప అలియాస్ రాజుపై ఎస్సీ పోక్సో యాక్ట్ చట్టాన్ని అమలుచేసి కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బి.శారద డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు కార్యాలయం మక్తల్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో కురువ సామాజిక వర్గానికి చెందిన 13 ఏళ్ల అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన వివాహితుడు గుడి శంకరప్ప అలియాస్ రాజు అత్యాచారానికి ఒడిగట్టాడు. అమ్మాయిని కత్తితో భయపెట్టి నోట్లో గుడ్డ కుక్కి లొంగదీసుకుని అత్యాచారం చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. నిందితుడు శంకరప్పను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో వస్తున్న రుగ్మతలు అమ్మాయిల పట్ల ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నాయని అన్నారు. సినిమా సంస్కృతి, అశ్లీల చిత్రాలు, నీలి చిత్రాలు చరవాణిలో వచ్చి యువత మెదళ్లను పాడు చేస్తున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వాలు కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేసి నియంత్రించాలని కోరారు. వెంటనే నిందితుని శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు డి.శారద, నాయకురాలు మహాదేవి, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, నాయకురాలు సందేహం, పివైఎల్ జిల్లా నాయకులు మల్లేష్, ఏఐపికెఎస్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు డి. శారద

## పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించండి..

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ కళాశాల హస్టళ్లు త్వరగా నిర్మాణం చేయండి. అలాగే రోజురోజుకు పెచ్చులూడుతున్న రాజభవనాన్ని మరమ్మత్తులు చేయండి. బడ్జెట్ సమావేశాల్లో ఇప్పుడ ఉన్న 22 కోట్లకు అదనంగా 10 నుండి 15 కోట్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే సంబంధిత మంత్రి వనపర్తిలో చదివిన ముఖ్యమంత్రి ని ఈ కార్యక్రమం ద్వారా అచలపక్ష ఐక్యవేదిక డిమాండు చేస్తుంది. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున గత ప్రభుత్వం మంజూరు చేసిన 22 కోట్ల నిధులు పాలిటెక్నిక్ కళాశాలకై వచ్చినవని, అయితే అందులో 8 కోట్ల 80 లక్షలకు సంబంధించిన హస్టల్ నిర్మాణానికని తెలిసింది. కనుక ఆ నిధులు నూతన ప్రభుత్వం అలాగే ఉంచి ఇంకా అదనంగా విద్యార్థుల తరగతి గదులకు హస్టల్ పెంపునకు 10 కోట్ల నుండి 15 కోట్ల వరకు అవసరం అవుతుందని నూతన ఎమ్మెల్యే ఈ బడ్జెట్ సమావేశాల్లో అవి శాంక్షన్ చేయించి విద్యార్థులకు అలాగే రాష్ట్రంలోనే పేరుగాంచిన పాలిటెక్నిక్ కళాశాలకు మేలు చేయాలని అచలపక్ష ఐక్యవేదిక ద్వారా విన్నవించుకుంటుంది. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ భాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కళాకారుడు మిద్దె నగేశ్, నాయకులు శివకుమార్, రేవల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



హస్టల్‌ను సందర్శించిన అఖిలపక్ష నాయకులు

## నామినేటెడ్ పదవి కోసం అబు బాకర్ అభ్యర్థన..!!

**-డీసీసీ అధ్యక్షుడు,దేవరకకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతి..**



**భూత్పూర్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** మూడు దశాబ్దాలకు పైగా కరడు గట్టిన కాంగ్రెస్‌వాదిగా ఉంటూ జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్‌లో సేవాదల్ మంచి పేరుతెచ్చుకుని,రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సంయుక్త కార్యదర్శిగా కొనసాగుతున్న తనకు నామినేటెడ్ పదవీ ఇవ్వాలని కోరుతూ భూత్పూర్‌కు చెందిన కాంగ్రెస్ సేవాదల్ సంయుక్త కార్యదర్శి అబు బాకర్ సిద్ధిఖీ డీసీసీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)కు వినతి పత్రం సమర్పించారు. ఎన్నటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపుతుందని అప్పుడు తనకు నామినేటెడ్ పదవుల్లో తన సేవల్ని గుర్తిస్తుందనే కొండంత ఆశతో ఉన్నానని.తాను 1992లో కాంగ్రెస్ కార్యకర్తగా చేరి కాంగ్రెస్ జాతీయ నాయకులతో సత్సంబంధాలు కల్గి ఉన్నానని అబు బాకర్ పేర్కొన్నారు.మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ వాదిగా పార్టీకి ఎనలేని సేవలు చేశానని,కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు జాతీయ కార్యక్రమాల్లో పాలు పంచుకున్నానని అబు బాకర్ వినతిపత్రంలో పేర్కొన్నారు.తన సేవల్ని గుర్తించి పార్టీ అధిష్టానం తనకు నామినేటెడ్ పదవీ ఏదిచ్చినా స్వీకరిస్తానని పేర్కొన్నారు.

## లక్ష్మాపూర్ పాఠశాల మరమ్మతులకు నోచుకోలేనట్టేనా...?

**నిధులు ఉన్న ముందుకు రాకపోవడంతో అంత ఉత్తుతదేనా..**

**ఉప్పునుంతల,ఫిబ్రవరి08 ప్రభాతవార్త:**అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలు అడ్డురావడంతో మరమ్మతులకు నోచుకోలేక నిధులు పుష్కలంగా ఉన్న అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా మండలంలో చోటు చేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన మన ఊరు మనబడి కార్యక్రమం కింద మండలంలో 13 పాఠశాలల మరమ్మతుల కోసం నిధులు కేటాయించారు. కొన్ని పాఠశాలల్లో మన ఊరు మనబడి కింద మరమ్మతులు పనులు చేపట్టినప్పటికి, కొన్ని పాఠశాలల్లో ప్రగతిలో ఉండగా లక్ష్మాపూర్ యుపిఎస్ పాఠశాలలో మాత్రం నేటికి మోక్షం కుదరలేదు. గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉండడంతో ప్రతిపక్ష పాత్ర పోషించిన తాజీ,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో పనులు చేపడితే నిధులు రాకుండా అడ్డుకుంటారని తాజా, మాజీ సర్పంచ్ పుష్ప గోవర్ధన్‌రెడ్డి పనులు చేయడానికి ముందుకు రాలేకపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, మన ఊరు మనబడి కింద మరమ్మతు పనులు చేపడతారని గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసి పాఠశాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదైమైనప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాల మరమ్మతులకు మోక్షం కలిగేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మరమ్మతులకు నోచుకోని లక్ష్మాపూర్ పాఠశాల

## మొక్కలను పరిశీలించిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు

**జడ్చర్ల,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** జడ్చర్లలోని డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య స్వాగతం పలికారు. అనంతరం గార్డెన్‌లోని వివిధ విభాగాల గురించి సదాశివయ్య వివరించారు. గార్డెన్‌లో పెంచుతున్న ఔషధ మొక్కల పనితీరును, వాటిని ఉపయోగించే పద్ధతులను సదాశివయ్య విద్యార్థులకు వివరించారు. అంతరించిపోతున్న మొక్కలు, అలంకరణ మొక్కలు అందే విధంగా హెర్బల్ లిప్‌స్టిక్ మొక్క, జీలుగ చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. గార్డెన్‌లోని కొత్త కేశవులు నెట్‌హౌస్, బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిశోధనలు వివరించారు. విద్యార్థులకు పాముల సంరక్షణ పద్ధతిని గురించి అవగాహన కలగజేసి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.అప్పియ చిన్నమ్మ, డా.సదాశివయ్య, పరిశోధక విద్యార్థిని రమాదేవి, కృష్ణవేణి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు చంద్రమౌళి, రామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.



బొటానికల్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు



బొటానికల్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

## మంత్రి సీతక్కను కలిసిన వరప్రసాద్‌రెడ్డి



**వెల్దండ,ఫిబ్రవరి08 ప్రభాతవార్త:**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు సీతక్కను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పర్చాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**



**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పాల్గొన్నారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిబంధనలు పాటించాలన్నారు. మక్తల్ నియోజకవర్గంలో డబుల్ ఓటర్లను గుర్తించి ముందు ఓటర్లు డేట్ ఆఫ్ బర్త్ చూడాలన్నారు. సమావేశంలో తహసిల్దార్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** జిల్లాలో హోంగార్డు సాయినాథ్ గత సంవత్సరం 11వ నెలలో అనారోగ్య కారణాల వల్ల మరణించాడు. హోంగార్డు కుటుంబానికి జిల్లా పరిధిలో పని చేస్తున్న హోంగార్డులందరు కలిసి రూ.1,00,900 (ఒక లక్ష తొమ్మిది వందలు) సేకరించి గురువారం కీ॥శే॥ సాయినాథ్ భార్య కవిత, ఇద్దరు పిల్లలు దీపిక, నానిలకు అదనపు ఎస్పీ నాగేంద్రుడు చేతుల మీదుగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ తోటి మిత్రుడు మరణించిన అతని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన హోంగార్డులందరిని అదనపు ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్‌బాబు, రవి పిసి హోంగార్డు మిత్రులు లయక్, శ్రీనివాసులు, దయాకర్ పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మానం



**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**మండలంలోని నారాయణపూర్ గ్రామాభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేశానని తాజా మాజీ సర్పంచ్ అంజినాయక్ అన్నారు. నారాయణపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అంజినాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన నారాయణపూర్ తాండ గ్రామాన్ని తన శాయశక్తుల అన్నివిధాలుగా అభివృద్ధి చేశానని,రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి హరి తరాణి, తారాసింగ్‌తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- ఫిబ్రవరి 11న గురుకుల ప్రవేశ పరీక్ష
- గంటముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జిల్లాలో నాలుగో తరగతి పూర్తి చేసి 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో గల గురుకుల కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11న టిజి సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో గురుకుల ప్రవేశ పరీక్ష


గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లతో సమావేశమైన జిల్లా అదనపు కలెక్టర్

రాసే 4172విద్యార్థుల కోసం 12 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. టిజి సెట్ పరీక్షలు ఫిబ్రవరి 11న ఆదివారం ఉదయం 11 గం.ల నుంచి మధ్యాహ్నం 1 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ఒకగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష వ్రాసిన వారు మెరిట్ ఆధారంగా, తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతాయని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.రఘు, గురుకులాల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వర్తక సంఘం అధ్యక్షునికి సన్మానం


నూతన వర్తక సంఘం అధ్యక్షునికి సన్మానిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** ఇటీవల వర్తక సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన పాలది.సుమన్ మరియు సభ్యులు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలసినారు.పాలధి.సుమన్ నిరంజన్ రెడ్డి ఆశీస్సులు అందుకొని సహకరించమని కోరారు.ఈ సందర్భంగా నిజాయితీగా వ్యాపారం చేసుకొనే ప్రతి ఒక్కరికీ నా సహకారం ఉంటుందని,వివాద రహితంగా సంఘాన్ని నడిపించి అందరి మన్ననలు అందుకోవాలని కోరారు.వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్,మీడియా కన్వీనర్ నంది మల్ల.అశోక్, వర్తక సంఘం నాయకులు విష్ణు,మహేష్, హరికృష్ణ, ప్రశాంత్,శ్రీకాంత్ బి.ఆర్.యస్ నాయకులు జాత్రు నాయక్,బీమపల్లి యాదవ్,జోహెబ్,చిట్యాల.రాము,బాబునాయక్ పాల్గొన్నారు.

# మోడీ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలను ఇంటింటికి వివరించాలి

- బిజెపి జిల్లా నాయకులు రామన్న వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దిరాజు

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** బిజెపి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు,కేంద్రీయ తాండ సర్పంచు ఎద్దుల దేవేందర్ అధ్యక్షతన గావ్ చలో అభియాన్ పల్లెకు పోదాం యోజన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యాక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మరియు గావ్ చలో అభియాన్ జిల్లా కో కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాలమ మేరకు వనపర్తి మండలంలో రేపటి నుండి గావ్ చలో (పల్లెకు పోదాం) అభియాన్ ప్రారంభం కానున్నదని 26 గ్రామాల్లో జిల్లా, మండల నాయకులు 24 గంటలు ప్రవాసి కార్యకర్తగా వెల్లనున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో జాతీయ రాష్ట్ర స్థాయిలో సాధించిన విజయాలను గ్రామ నాయకులతో కలిసి ప్రజల్లోకి వెళ్లి500 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని మోదీ కృషితో పునప్రతిష్ట జరిగిన విషయం,పాకిస్తాన్ టెర్రరిస్టు బాంబుదాడులతో అశాంతికి నిలువైన జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో శాంతి ప్రగతి స్థాపన, 150 పైగా ప్రపంచ దేశాలు పాల్గొన్న జి 20 కూటమి సమావేశం జమ్మూ కాశ్మీర్లో విజయవంతంగా నిర్వహణ, చంద్రయాన్ 2 ఆదిత్య 1 మంగల్‌యాన్, గగన్ యాన్ లాంటి అంతరిక్ష అద్భుతాలు, నారీ శక్తివంతం అభియాన్ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ స్వచ్ఛ భారత్ ద్వారా 11 కోట్ల టాయిలెట్ల నిర్మాణం, డిజిటల్ పేమెంట్లు కోవిడ్ నిర్వహణ యోగ ద్వారా ప్రపంచానికి ప్రేరణగా నిలిచామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది అన్నదాతలకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 6000, 29 లక్షల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్యానికి భరోసా, 18.75 మహిళా మణులకుఉజ్వల పథకం 4500 కిలో



సమావేశంలో మాట్లాడుతున్న రామన్న వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దిరాజు

మీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, 4200 కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు, రాష్ట్రానికి 3 సెమీ సూపర్ స్పీడ్ వందే భారత రైళ్లు, రాష్ట్ర రాజధానిలో రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రైల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులకు కేంద్ర నిధులు, జాతీయ స్థాయి ఆసుపత్రి బీబీనగర్‌లో ఎయిమ్స్, ములుగులో సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం, మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, దశాబ్దాలుగా పసుపు రైతుల చిరకాల వాంఛ అయిన నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు, రైల్వే వేగన్ ఫ్యాక్టరీ, టెక్స్ టైల్ ఫ్యాక్టరీ, కర్ణాటక రాష్ట్రం హసన్ నుండి చర్లపల్లి వరకు ఎల్పిజి గ్యాస్ పైప్ లైన్, ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు, భద్రాచలం అలంపూరు రామప్ప దేవాలయంకు ప్రసాద్ స్కీం ద్వారా వందలాది కోట్ల నిధులు,2023 నుంచి2029 వరకు80 లక్షల పేదలకు ఉచిత బియ్యం పంపిణీ, 60 లక్షల మంది వ్యాపారులు ముద్ర లోన్‌తో స్వయంసాధికారత పొందడం,రాష్ట్రంలోని 14 రకాల చేతివృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారామూడు లక్షల లోను సమకూర్చడం వంటి అనేక విషయాలను కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మరొక్కసారి మోదీ ప్రభుత్వాన్ని దీవించాల్సిందిగా ప్రజలను ఉత్తేజవంతులను చేయాల్సిన బాధ్యత ప్రవాసి కార్యకర్తగా వెళ్లే నాయకులపై ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గావ్ చలో అభియాన్ జిల్లా కోకన్వీనర్ పెద్దిరాజు , జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, జల్లి నరసింహ, ఉపాధ్యక్షులు రాజేశ్ శెట్టి, కాటమోని శ్రీనివాస్ గౌడ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు వాకిటి సుదర్శన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బాలరాజు, యువ మోర్చా అధ్యక్షులు అంజి, బూత్ కమిటీ అధ్యక్షులు చిలుక నవీన్, సాగర్, మేడమోని కుమార్, లక్ష్మారెడ్డి, శివ, జైపాల్‌రెడ్డి, సాతర్ల మల్లేశ్, రంజిత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవు


కంసానిపల్లిలో గ్రామ ప్రత్యేక అధికారి,ఎంపిడిఓ లక్ష్మణ్‌రావును సన్మానిస్తున్న గ్రామస్తులు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 08ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుద్ధ్యం పాటించడం వల్ల వ్యాధులు దరిచేరవని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా రెండోరోజు గురువారం మండలంలోని కంసానిపల్లి గ్రామంలో పాల్గొని పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు కంసానిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో అన్ని వీధుల్లో ప్రజలతో కలిసి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నర్సరీ పనులను పరిశీలించారు. హరిత హారం కింద నాటిన మొక్కలకు పాదులు తీసి నీరు పట్టారు. అదే విధంగా మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో మండల పంచాయతీ అధికారి నారాయణ పాల్గొన్నారు. మామిళ్లపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా రావడంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజేష్, పవన్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు ఉమాపతి చారి, సత్యనారాయణ, ఆయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద మందడి ఎస్ఐకి సన్మానం



**పెద్దమందడి,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ ను గురువారం పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. మండల ప్రజలకుఅందుబాటులో ఉండిపోలీస్ శాఖపరమైన సేవలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఎస్.ఐ శివకుమార్ మాట్లాడుతూ.. మండల ప్రజలు,నాయకుల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు.ఎస్ఐని సన్మానించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జగత్‌పల్లి గట్టుయాదవ్,అల్వాల,చిన్నమందడి మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,శేషు యాదవ్,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు

**పెద్దమందడి,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో మండలంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండన్న యాదవ్ తెలిపారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలో తహసీల్దార్ కిషన్ నాయక్ తో మండలంలోని వివిధ పత్రికల జర్నలిస్టులు ప్రత్యేక సమావేశమయ్యారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తమ సేవలకు గాను తహసీల్దార్ కిషన్ నాయక్‌కు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే ప్రశంసపత్రాన్ని అందజేశారు.అందుకుగాను జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం తహసీల్దార్‌తో జర్నలిస్టులు మాట్లాడుతూ....ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలని కోరారు.అందుకు స్పందించిన తహసీల్దార్ త్వరలోనే ఇండ్ల స్థలాలను గుర్తించి ఎమ్మెల్యే కు నివేదిక అందజేస్తామని తెలిపారు. అంతకుముందు పెద్దమందడి మండల నూతన



ఎస్ ఐగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ ను జర్నలిస్టులు కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వెంకట్ గౌడ్,బి.రాజు,వివిధపత్రికల,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఈశ్వర్, చంద్రశేఖర్ రెడ్డి,గోపాలకృష్ణ యాదవ్,మన్యం మల్లేష్ యాదవ్,బండి రాజు,నాగరాజు,భాజ శేఖర్,గోపాలకృష్ణయాదవ్, మన్యం మల్లేష్ యాదవ్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు


అచ్చంపేట సిఐ రవిందర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 08ప్రభాతవార్త:** అచ్చంపేట సర్కిల్ ఇన్స్ పెక్టర్ రవిందర్‌ను గురువారం ఉప్పునుంతల మండల కాంగ్రెస్ నేతలు తిప్పర్తి నరసింహారెడ్డి, పెనిమిళ్ళ ప్రతాప్‌రెడ్డి, సూరం ప్రశాంత్‌రెడ్డి, రమేష్‌లు శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. పోలీస్ శాఖలో ఇటీవల జరిగిన బదిలీలలో అచ్చంపేట సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## ఒకే ఈతలో రెండు లేగదూడలు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** మండలంలోని కంసానిపల్లి గ్రామం లోని పాడిరైతు వెల్టూరి యాదయ్యకు చెందిన ఆవు రెండు లేగదూడలకు జన్మనిచ్చింది. సాధారణంగా ఒకే ఈతలో ఆవు ఒకే లేగ దూడకు జన్మ నిస్తుంది. కాగా గురువారం ఆవు రెండు లేగ దూడలకు జన్మ నిచ్చింది. కాసేపయ్యాక రెండు లేగదూడలు చనిపోయాయి. అరుదుగా రెండు లేగ దూడలు పుడుతాయని, జన్యులోపాల వల్ల ఇలా జరగవచ్చని పశుసం వర్ధకశాఖ అధికారులు చెప్పారు. జన్మనిచ్చిన బిడ్డలు చనిపోవడంతో ఎంతకు లేకపోవడంతో తన తల్లిఅయిన ఆవు ఎంతో విషాదంతో తన పిల్లల చూపు తున్న బాధ వర్ణనాతీతంగా మారింది.



## పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలి

- జెడ్పీ సీఈవో కాంతమ్మ

**ఇటిక్యాల ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రత్యే అధికారుల ఆధ్వర్యంలో కొనసాగించాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్లను శుభ్రం చేయించాలని అలాగే తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని ఎంపిడివో రాఘవకు జిల్లా జడ్పీ సీఈఓ కాంతమ్మ సూచించారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామపంచాయితీలో పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అలాటే సమీపంలో గల కస్తూర్బా గాంధీ బాలకల విద్యాలయాన్ని తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు అందిస్తున్న మెనూ ప్రకారం భోజన ప్రకారం భోజన వివరాలను ప్రత్యేక అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఉండే గదులను పరిశీలించి అలాగే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ సమీప పరిసర ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని ప్లాస్టిక్ వస్తువులు లేకుండా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.


ప్లాస్టిక్ లేకుండా చూడాలని యజమానికి సూచిస్తున్న జడ్పీ సీఈఓ

## గ్రామాభివృద్ధికి కృషి


అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేస్తున్న మోతిలాల్‌నాయక్

**వెల్దండ, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మండలంలోని ఉమ్మడి చౌదర్‌పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ అన్నారు. చౌదర్‌పల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.3లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మోతిలాల్‌నాయక్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి సహకారంతో గ్రామాలాభివృద్ధికి పెద్ద పీట వేస్తానన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ లక్ష్మయ్య, వెంకటయ్య, గోపాల్, జగన్, శ్రీశైలం, కొండల్, మల్లేష్, పంతునాయక్, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటికి ఘన సన్మానం



**కొత్తకోట,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** పాలమూరు న్యాయయాత్రలో భాగంగా కొత్తకోటకు వచ్చిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని యువ న్యాయవాది కాంగ్రెస్ యువ నాయకులు మునగారి కృష్ణ ఆధ్వర్యంలో శాలువా పూల మలాలతో ఘనంగా సన్మానించారు.కొత్తకోట పట్టణంలోని మదర్ థెరిస్సా జంక్షన్ దగ్గర నుండి చేపట్టిన పాదయాత్ర కొత్తకోట చౌరస్తా వరకు చేరుకోగా వారికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.గెలిచి మంత్రి అయిన తరువాత మొదటిసారి కొత్తకోటకు వచ్చిన మంత్రిని సన్మానించినట్లు కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి

**చిన్నచింతకుంటఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పెంచుకుని తప్పుదారి పట్టకుండా అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై వెంకటస్వామి తెలిపారు. గురువారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సురక్ష పోలీస్ కళాజాత బృందం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నేరపూరిత చర్యలకు పాల్పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోరాదని ఏఎస్సై సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో సామాన్య ప్రజలు కూడా సెల్‌ఫోన్ వినియోగించడంతో అనాలోచితంగా గుర్తు తెలియని యాప్‌లను వినియోగిస్తూ సైబర్ నేరగాళ్ల మోసాలకు బలువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సురక్ష పోలీస్ కళాజాత బృందం కళాకారులు రాములు, జగదీష్, శ్రీనివాస్, శివరాములు పాడిన పాటలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం రవిశంకర్, సురక్ష పోలీస్ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఎస్సై హరిప్రసాద్‌కు సన్మానం

**గోపాలపేట,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రము స్థానిక పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై చేపట్టిన హరిప్రసాద్ గురువారం గోపాలపేట మండలం మున్నూరు గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి బాధగౌని హర్షవర్ధన్‌గౌడ్, వినియోగ దారుల హక్కుల సంస్థ వనపర్తి జిల్లా అధ్యక్షులు బాధగొని నరేష్ గౌడ్లు ఎస్సై హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.అనంతరం మండలంలోని గ్రామాలు పలు విషయాలు చర్చించారు.



## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన జడ్పీ చైర్మన్

**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సహకరించాలని గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని జిల్లా జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య మర్యాదపూర్వకంగా కలిసిసత్కరించారు.ఈ సందర్భంగా అన్ని విధాలజోగులాంబ జిల్లా అభివృద్ధికి సహకరించాలని వారికి విన్న వించారు.


రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య

## జంతువుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఉండాలని జంతువులను సంరక్షించడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతువుల పట్ల ప్రజలు సాన్నిహిత్యం, జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన నిబంధనలు దళిత అంశాలపై ముద్రించిన పోస్టర్, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీధికుక్కల పట్ల సానుభూతితో వ్యవహరించాలన్నారు. వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు. వాటికి ఆహారం త్రాగు నీరు అందించాలని, వాటిని హింసకు గురి చేయరాదన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నిర్దయంగా బయటకు వదలరాదని, కుక్క కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు జంతు హింస చేయరాదని,జంతువుల పట్లకరుణతో ఉండి వాటిని సంరక్షించాలన్నారు. కలెక్టర్‌తో పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పశుసంవర్ధకశాఖ పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

## అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో టి. నందిని, బాలుర విభాగంలో టి. రాజేష్ 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో చక్కటి ప్రతిభ చాటి ఇరువురు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు. ఈనెల 10న భద్రాద్ర కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు.అండర్ 14 అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## మతాలకతీతంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**మతాలకతీతంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రా మంలోని హజ్రత్ ఖాజా బందే నవాజ్ 63వ ఉర్సు ఉత్సవాలకు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి హజరై ప్రత్యేక ఫాతి హా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, ఎండీ.ఖాజామైనుద్దిన్, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌గౌ డ్, సుభాష్, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్,సతీష్, సుమన్, గణేష్, కిశోర్, విష్ణు తదితరులు ఉన్నారు

## మారుమ్రోగిన శివనామస్మరణ

### మహా పడిపూజలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ



**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చిన్న వడ్డెమాన్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీరామలింగేశ్వర ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు వీరేశం స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ మహా పడిపూజలో మహా గణపతిపూజ, కలశారాధన, శ్రీశైల మల్లికార్జున స్వరూప పార్థివలింగ అర్చన పూజ మహోత్సవాన్ని వేదమంత్రాల సాక్షిగా మహాపడి పూజను జరిపించారు. ఈ మహా పడిపూజకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో శివస్వాములు హాజరయ్యారు. శివ స్వాముల కీర్తనలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. శివ స్వాములకు, భక్తులకు విండో ఛైర్మన్ సురెందర్‌రెడ్డి అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈమహా పడిపూజలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, జడ్పీటిసి వట్టెం రాజేశ్వరిరాము, ఎంపిటిసి స్వప్న శివకుమార్‌లు పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజలో ఆలయ ఫిట్‌పర్సన్ కుమార స్వామి, ఆలయ కమిటి సభ్యులు ఆత్మలింగం, ప్రభులింగంతో పాటు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**మక్తల్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన శంకరప్ప అలియాస్ రాజుపై ఎస్సీ పోక్సో యాక్ట్ చట్టాన్ని అమలుచేసి కఠినంగా శిక్షించాలని పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బి.శారద డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు కార్యాలయం మక్తల్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో కురువ సామాజిక వర్గానికి చెందిన 13 ఏళ్ల అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన వివాహితుడు గుడి శంకరప్ప అలియాస్ రాజు అత్యాచారానికి ఒడిగట్టాడు. అమ్మాయిని కత్తితో భయపెట్టి నోట్లో గుడ్డ కుక్కి లొంగదీసుకుని అత్యాచారం చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. నిందితుడు శంకరప్పను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో వస్తున్న రుగ్మతలు అమ్మాయిల పట్ల ఇలాంటి దారుణాలకు ఒడిగ డుతున్నాయని అన్నారు. సినిమా సంస్కృతి, అశ్లీల చిత్రాలు, నీటి చిత్రాలు చరవాణిలో వచ్చి యువత మెదళ్లనుపాడు చేస్తున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వాలు కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేసి నియంత్రించాలని కోరారు. వెంటనే నిందితుని శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. లేని పక్షంలోతమ సంఘాలఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షులు డి.శారద, నాయకురాలు మహాదేవి, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, నాయకురాలు సందేహం, పివైఎల్ జిల్లా నాయకులు మల్లేష్, ఏఐపికెఎస్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించండి..

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ కళాశాల హస్టళ్లు త్వరగా నిర్మాణం చేయండి. అలాగే రోజురోజుకు పెచ్చులూడుతున్న రాజభవనాన్ని మ రమ్మత్తులు చేయండి. బడ్జెట్ సమావేశాల్లో ఇప్పుడ ఉన్న 22 కోట్లకు అద నంగా 10 నుండి 15 కోట్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే సంబంధిత మంత్రి వనపర్తిలో చదివిన ముఖ్యమంత్రి ని ఈ కార్యక్రమం ద్వారా అచలపక్ష ఐక్యవేదిక డిమాండు చేస్తుంది. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగుతు న్నందున గత ప్రభుత్వం మంజూరు చేసిన 22 కోట్ల నిధులు పాలిటెక్నిక్ కళాశాలకై వచ్చినవని, అయితే అందులో 8 కోట్ల 80 లక్షలకు సంబంధించిన హస్టల్ నిర్మాణానికని తెలిసింది. కనుక ఆ నిధులు నూతన ప్రభుత్వం అలాగే ఉంచి ఇంకా అదనంగా విద్యార్థుల తరగతి గదులకు హస్టల్ పెంపునకు 10 కోట్ల నుండి 15 కోట్ల వరకు అవసరం అవుతుందని నూతన ఎమ్మెల్యే ఈ బడ్జెట్ సమావేశాల్లో అవి శాంక్షన్ చేయించి విద్యార్థులకు అలాగే రాష్ట్రంలోనే పేరుగాంచిన పాలిటెక్నిక్ కళాశాలకు మేలు చేయాలని అచలపక్ష ఐక్యవేదిక ద్వారా విన్నవించుకుంటుంది. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ భాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కళాకారుడు మిద్దె నగేశ్, నాయకులు శివకుమార్, రేవల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతి

**భూత్పూర్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** మూడు దశాబ్దాలకు పైగా కరడు గట్టిన కాంగ్రెస్‌వాదిగా ఉంటూ జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్‌లో సేవాదల్ మంచి పేరుతెచ్చుకుని, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సంయుక్త కార్య దర్శిగా కొనసాగుతున్న తనకు నామినేటెడ్ పదవీ ఇవ్వాలని కోరుతూ భూత్పూర్‌కు చెందిన కాంగ్రెస్ సేవాదల్ సంయుక్త కార్యదర్శి అబు బాకర్ సిద్దిఖీ డీసీసీ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధు సూధన్‌రెడ్డి(జీఎంఆర్)కు వినతి పత్రం సమర్పించారు. ఎన్నటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపుతుందని అప్పుడు తనకు నామినేటెడ్ పదవుల్లో తన సేవల్ని గుర్తిస్తుందనే కొండంత ఆశతో ఉన్నానని.తాను 1992లో కాంగ్రెస్ కార్యకర్తగా చేరి కాంగ్రెస్ జాతీయ నాయకులతో సత్సం బంధాలు కల్గి ఉన్నానని అబు బాకర్ పేర్కొన్నారు.మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ వాదిగా పార్టీకి ఎనలేని సేవలు చేశానని,కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు జాతీయ కార్యక్రమాల్లో పాలు పంచుకున్నానని అబు బాకర్ వినతిపత్రంలో పేర్కొన్నారు.తన సేవల్ని గుర్తించి పార్టీ అధిష్టానం తనకు నామినేటెడ్ పదవీ ఏదిచ్చినా స్వీకరిస్తానని పేర్కొన్నారు.

## మొక్కలను పరిశీలించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

**జడ్చర్ల,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** జడ్చర్లలోని డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య స్వాగతం పలికారు. అనంతరం గార్డెన్‌లోని వివిధ విభాగాల గురించి సదాశివయ్య వివరించారు. గార్డెన్‌లో పెంచుతున్న ఔషధ మొక్కల పనితీరును, వాటిని ఉపయోగించే పద్ధతులను సదాశివయ్య విద్యార్థులకు వివరించారు. అంతరించిపోతున్న మొక్కలు, అలంకరణ మొక్కలు అందే విధంగా హెర్బల్ లిప్‌స్టిక్ మొక్క, జీలుగ చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. గార్డెన్‌లోని కొత్త కేశవులు నెట్‌హౌస్, బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిశోధనలు వివరించారు. విద్యార్థులకు పాముల సంరక్షణ పద్ధతిని గురించి అవగాహన కలగజేసి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.అప్పియ చిన్నమ్మ, డా.సదాశివయ్య, పరిశోధక విద్యార్థిని రమాదేవి, కృష్ణవేణి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు చంద్రమౌళి, రామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ నేరానికి గురైతే 1930కి కాల్‌చేయండి
- సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి
- ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి కోరారు. ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు, సైబర్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎస్‌విఎస్ వైద్య కళాశాలలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి సైబర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఎలా ఉండాలో విద్యార్థులకు అవగాహన సూచనలు జారీ చేశారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు మీకు గిఫ్ట్‌లు వచ్చాని,మీరు లక్కి డ్రాలో గెలుపొందాలని, ఆన్‌లైన్‌లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతున్నాయని ఇలా మోసాలు చేయడం జరుగుతుందని వారిపై అప్రమత్తత అవసరమన్నారు. కస్టమర్ కేర్ నంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్ నుండి మాత్రమే తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నంబర్లను ఉంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోన్‌కాల్స్ ద్వారా మీకు బ్యాంకు వివరాలు అడిగితే వాళ్ళు సైబర్ నేరగాళ్లని గుర్తించాలన్నారు. బ్యాంకువారు కెవైసి, పాన్‌కార్డు అప్డేట్ కోసం ఎలాంటి మెసేజ్‌లు పంపరని గమనించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930కి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ జోషి, సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ గోపాల్, ఐటి ఇంఛార్జి ఆర్‌ఎస్‌ఐ రవి, మహబూబ్‌నగర్ గ్రామీణ సబ్ ఇన్స్‌పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పదేళ్లలో ఎంతో అభివృద్ధి

- పాలమూరు ఎంపీ స్థానం కైవసం చేసుకుంటాం
- కేంద్ర పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి
- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్



గోడపై కమలం పువ్వు గుర్తును వేస్తున్న శాంతికుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** కేంద్రంలో మోడీ హయాంలో పదేళ్లలో దేశవ్యాప్తంగా ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయని అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న మోడీని మరో సారి ప్రధానిగా చేయాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీలో బాదేపల్లిలో గోడ రాతల అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి విజయాలు, రాష్ట్ర స్థాయి విజయాలు ప్రజలకు వివరిస్తూ అలాగే మరోసారి మోడీ సర్కార్ పాలమూరులో మోడీ సర్కార్ వాల్ ప్రింటింగ్‌ను రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో మోడీ నాయకత్వంలో దేశంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని బిజెపి కార్యకర్తలకు సూచించారు. పాలమూరు ఎంపి సీట్లు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లలో పేదలకు ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలకు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు గావ్ ఛలో అభియాన్‌లో భాగంగా నవాబ్‌పేట మండలం ఎన్మన్‌గండ్లలో ప్రతిపక్ష పార్టీల నాయకులను కలవడంలో భాగంగా బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు డిప్యూటి సర్పంచ్ రఘువీర్‌ను వారి నివాసంలో కలిశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సామలనాగరాజు, ప్రతాప్‌రెడ్డి, సీతారాం కృష్ణయ్య, ఆంజనేయులు, మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, మురళికృష్ణ, శేఖర్, ప్రశాంత్, శివశంకర్, వెంకటేష్, అంజలి, గణేష్, శివశేఖర్, దోజర్‌శివ, నవీన్, వినయ్, శ్రీకాంత్, పవన్‌గౌడ్, రానా, పవన్, అజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

# తెలంగాణలో 15 ఎంపి సీట్లు ఖాయం

- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రవినాయక్

**రాజాపూర్,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 15 ఎంపి సీట్లు గెలవడం ఖాయమని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నివాసంలో గురువారం మీడియాతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా గురువారం కొత్తకోటలో నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్‌కు వెళ్తున్న మంత్రి మార్గ మధ్యలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నివాసంలో మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 15 ఎంపి సీట్లు గెలవడం ఖాయమన్నారు. పాలమూరు నుంచి ఎంపిగా గెలుపొందిన మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు పాలమూరు ప్రజలను పట్టించుకోలేదన్నారు. కృష్ణ, గోదావరి, నీటి పంపకాలలో కూడా రాష్ట్రానికి అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా పూర్తి కాలేదని అప్పుడే ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ నాయకులు నిందలు వేయడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంమళ్లీ తీసుకొస్తామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి, జిల్లా కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి



వార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్, అధికారులు

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి08 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సమన్వయంతో పని చేయాలని తహసిల్దార్ సి. కృష్ణయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని తిరుమలాపూర్, ఉంద్యాల గ్రామాలలోని వార్డులను పరిశీలించి సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై ప్రత్యేక అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజాప్రతినిధులు లేనిలోటు కనబడకుండా పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామ పంచయతీలలో నిత్యం జరిగే పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటినుండి తడిచెత్త, పొడిచెత్తలను వేరు వేరుగా సేకరించాలని, హరితహారం కింద నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, గ్రామ పంచాయతీలలో అక్రమ వెంచర్ల ఏర్పాటుపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పి. సత్యం, కవిత హనుమంతు, ఎంపిటిసి లక్ష్మన్న, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలంగాణలో బిసిలకే అధిక ఎంపి సీట్లు కేటాయించాలి

- అఖిల భారత రజక రిజిస్ట్రేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు



**రాజాపూర్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకే అధిక ఎంపి సీట్లు కేటాయించాలని అచల భారత రజక రిజిస్ట్రేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో గురువారం బిసి నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకే అధిక ఎంపి సీట్లు కేటాయించాలని ఏ పార్టీ బిసిలను పట్టించుకోకపోయినా చిన్నచూపు చూచిన రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఒకవేళ బిసిలకు ఎంపి సీట్లు కేటాయించకపోతే బలమైన బిసి నాయకుల్ని తెలంగాణ రాష్ట్రంలో అన్ని లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం బిసిలు ఉన్నారని బిసిలకు గురైన న్యాయం జరగాలంటే బిసి నాయకులు, ఎంపిలు కావాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మహాసభ జిల్లా కన్వీనర్ కంచనపల్లి చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సున్నపు లక్ష్మయ్య, జగ్గం సత్యం, ముదిరాజన సంఘం ఉపాధ్యక్షులు జింకల వెంకటయ్య, గుళ్లశేఖర్, ముదిరాజ్ సంఘం కార్యదర్శి కొత్తలింగం, గొల్లపల్లి యాదయ్య పాల్గొన్నారు.

## క్రికెట్ ఫైనల్ పోటీని ప్రారంభించిన మాజీ మంత్రి

**పేబ్బేర్ ఫిబ్రవరి8 ప్రభాతవార్త:**ప్రజాపక్షంలో మనం చేపట్టేఅభివృద్ధి పనులు శాశ్వతంగా నిలుస్తాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రతి ఏడాది నిర్వహించు శ్రీ చౌడేశ్వరి ఉత్సవా లను పేరస్కరించుకొని పి.జె.పి క్రీడాప్రాం గణంలో హనుమాన్,అజాద్ యూత్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న పెబ్బేర్ ప్రీమియర్ లీగ్ 14 క్రికెట్ ఫైనల్ పోటీని గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కురుణశ్రీ సాయినాథ్‌తో కలిసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించి క్రీడాకారులను ఉత్సహపరిచారు. మంత్రిగా ఉన్న హయంలో ఎంతోక ష్టపడి ఇరిగేషన్ శాఖ అధికారులతో మా ట్లాడిపెబ్బేరు పట్టణానికి తలమానికంగా ఉన్న పి.జె.పి క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు కు కృషిచేసినందుకు మంత్రి నిరంజన్‌రెడ్డికి నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రత్యేకచోరవతోనే క్రీడామైదానం ఏర్పాటుచేశామన్నారు. కేయిదామైదాణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరచే బాధ్యత మున్సిపాల్ పాలకవర్గం తీసుకోవాలని సూచించారు. పురపాలక కేంద్రంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు నాతోడ్పాటు ఉంటుందన్నారు. ఈకార్యక్రమములో మున్సిపాల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బిఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు వనం రాములు యాదవ్, కౌన్సిలర్స్ అక్కమ్మ,గుడిసె పద్మ, మేకల సుమతి, పార్వతమ్మ,ఎల్లారెడ్డి,రామకృష్ణ,నాయకులు గౌని బుచ్చారెడ్డి,రాజశేఖర్, గోల్డ్ బాల స్వామి,విశ్వరూపం,శంకర్ నాయుడు,మేకల ఎల్లయ్య గుడిసె వేణు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధినామ సంవత్సర పంచాగాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** దేవ రకద్రలో బుదవారం రాత్రి వీరశైవ జంగమ అర్చక పురోహిత సంఘం అధ్వర్యంలో శ్రీ క్రోదినామ సంవత్సర నూతన పంచాగాన్ని ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి ఆవిష్కరించారు.స్థానిక ప్రజాభవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బ్రహ్మశ్రీ నందుల మఠం శ శిభూషణ సిద్దాంత వీరశైవ ఆగమ సలహాదా రుల చేత శ్రీకొలను భారతి పంచాగాన్ని గు నించబగింది.పంచాగం ఆవిష్కరణ సంద ర్భంగా ఎమ్మెల్యేకు వీరశైవ బ్రహ్మణులు వేద మంత్రోశ్చరణచే ఆశీర్వచనం పలికారు. అలాగే ఎమ్మె ల్యే దంపతుల ఫోటోను అర్చకులు ఎమ్మెల్యేకు అందజేశారు.పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఉమ్మడిజిల్లా వీరశైవ జంగమఅర్చక పురోహిత సంఘం, నియోజకవర్గం ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చక సంఘం అధ్యక్షుడు కన్మనూర్ సురేశ్‌శాస్త్రి,సర్వేశ్వర్‌శాస్త్రి,గోపన్‌పల్లి మఠం సురేశ్‌శాస్త్రి,భూషణ్‌స్వామి పరమేశ్‌స్వామి, రవిశంకర్ శాస్త్రి,నటరాజ్‌శాస్త్రి,అనిల్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దరాజమూర్ అంజిల్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి సిఐగా సోమ నర్సయ్య

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 08 ప్రభాతవార్త :** కోస్గి నూతన సిఐగా జె. సోమనర్సయ్య గు రువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు నాగర్‌కర్నూల్ జి ల్లా వెల్దండ సిఐగా పనిచేసి బదిలీపై రావ డం జరిగింది. ఇంతకు ముందు కోస్గి సిఐ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న జనార్ధన్ ఐజిపి ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. అనంతరం నూతన సిఐ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యా లయంలో కలిసి మొక్కను అందజేశారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదు లను పరిష్కరించాలని, వారికి భద్రతా భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నూత న సిఐ మాట్లాడుతూ కోస్గి సర్కిల్ పరిధిలో ప్రజలందరికి అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే సర్కిల్ పరిధిలోని ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరిత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**క్రమ, శిక్షణ కటోర సాధనతో ప్రతి క్రీడాకారుడు సాధన చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. గురువారం కల్వకుర్తి మినీ స్టేడి యంలో జరుగుతున్న పుట్ బాల్ క్రీడాకా రుల శిక్షణను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సందర్శించారు. పుట్ బాల్ క్రీడాకా రులకు క్రీడా దుస్తులను చైర్మన్ ఎడ్మ స త్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్ బాల్ క్రీడా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం ఉన్న క్రీడా అని ఆయన అన్నారు. పుట్ బాల్ క్రీడాలో రాణిస్తే దేశ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజయ్ గౌడ్, కోచ్ వెంకట్రామ్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:**శాంతిభద్రతల పరిరక్ష ణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సీఐ నాగర్జున తెలిపారు. బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ నాగర్జున సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ చైతన్యపురిలో సీఐగా విధులు నిర్వరిస్తూ బదిలీపై కల్వకుర్తికి వచ్చానన్నారు. మాదక ద్రవ్యాల వాడ కం, విక్రయం, కొనుగోలు చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. యువత ప్రధానంగా మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ చాలెన్లపై గడువు పెంచిందని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరి సహకారంతో కల్వకుర్తిలో శాంతిభద్రతలను పరిరక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.